నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

యాదాద్రి భువనగిరి

గురువారం 12 అక్టోబర్ 2023
THURSDAY, OCTOBER 12, 2023
YADADRI BHUVANAGIRI
పేజీలు PAGES : 12



భువనగిరిలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి

# బీఆర్ఎస్‌కు హ్యాట్రిక్ ఖాయం

## అన్ని వర్గాలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు

పార్టీ గెలుపునకు కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలి

16న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి

భూదాన్‌పోచంపల్లి, భువనగిరిలో బీఆర్ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

3లో..





భువనగిరిలోని భవిత కేంద్రం

# దివ్యాంగులకు భరోసా



# భవిత

4లో..

## ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు సర్కారు అండ

మండలాల్లో భవిత కేంద్రాల ఏర్పాటు

సెంటర్లలో సకల సదుపాయాల కల్పన

విద్య, స్పీచ్ థెరపీ, ఫిజియోథెరపీ, వ్యాయామాలు

కదల్లేని పిల్లల కోసం ఇంటికెళ్లి విద్యాబుద్ధులు

రవాణా భత్యాలు, అలవెన్స్‌ల అందజేత

17సెంటర్లలో 1,450 మందికి ప్రభుత్వ సేవలు

దివ్యాంగులకు రాష్ట్ర సర్కారు భరోసాగా నిలుస్తున్నది. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు అండగా ఉంటున్నది. వారికి ఏ ఇబ్బందులు లేకుండా కంటికి రెప్పలా చూసుకుంటున్నది. మనోధైర్యం కల్పించేలా వివిధ కార్యక్రమాలు చేపడుతున్నది. అంతటా భవిత కేంద్రాలు ఏర్పాటు చేసి కొండంత ధీమా కల్పిస్తున్నది. జిల్లాలో 17 భవిత కేంద్రాలు విజయవంతంగా కొనసాగుతున్నాయి. ఇందులో ప్రతిరోజూ నిత్యకృత్యాలతోపాటు విద్య, స్పీచ్ థెరపీ తదితర వాటిల్లో మెళకువలు నేర్పిస్తున్నారు. వివిధ రకాల వసతులు, సామగ్రి కల్పించడంతోపాటు ఫిజియోథెరపీ సేవలు అందిస్తున్నారు. అంతేకాకుండా రవాణా భత్యం, ప్రత్యేక అలవెన్స్‌లు చెల్లిస్తున్నారు. ఫలితంగా దివ్యాంగుల్లో ఆత్మస్థైర్యం పెరిగి విద్యలో రాణిస్తున్నారు.

– యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 12 (నమస్తే తెలంగాణ)

# చేరికల జోరు



8లో..

బీజేపీ మోత్కూరు మున్సిపాలిటీ అధ్యక్షుడు బయ్యని రాజుతోపాటు పలువురికి గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కిశోర్‌కుమార్

వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లోకి భారీగా వలసలు కొనసాగుతున్నాయి. బుధవారం మోత్కూరు మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడితోపాటు పలువురు, తిరుమలగిరి మండలం వెలిశాల, నూతనకల్ మండలం మిర్యాల గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. భూదాన్‌పోచంపల్లి మండలం జూలూరు, భువనగిరి మండలం తుక్కాపురం గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సమక్షంలో గులాబీ కండువా కప్పుకొన్నారు.

–మోత్కూరు, అక్టోబర్ 11

# పండుగలకు ప్రత్యేక బస్సులు

బతుకమ్మ, దసరాకు నల్లగొండ రీజియన్ నుంచి 385 బస్సులు నడపనున్న ఆర్టీసీ

మధ్య పేజీల్లో..

సాధారణ చార్జీలే వసూలు

ప్రయాణికులకు లక్కీడ్రా ద్వారా బహుమతుల అందజేత

ఈ నెల 21 నుంచి 23 వరకు, 28నుంచి 30 వరకు ప్రయాణించిన వారికి మాత్రమే..





ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేందుకు ఆర్టీసీ అనేక కార్యక్రమాలు చేపడుతున్నది. ఎప్పటిలాగే బతుకమ్మ, దసరా పండుగకు ప్రత్యేక బస్సులు నడిపించేందుకు ఏర్పాట్లు చేస్తున్నది. ఈ మేరకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 7 డిపోల నుంచి 385 అదనపు బస్సులు ఈ నెల 13 నుంచి వివిధ ప్రాంతాలకు తిరుగనున్నాయి. ఈ సారి కూడా సాధారణ చార్జీలే ఉంటాయని ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఈ నెల 21 నుంచి 23వ తేదీ, 28 నుంచి 30వ తేదీ వరకు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే వారికి లక్కీ డ్రా ద్వారా బహుమతులు అందించనున్నారు. రీజియన్‌లో మొత్తం 10 మందికి (పురుషులు 5, మహిళలు 5) రూ. 9,900 విలువల గల బహుమతులను ఇవ్వనున్నారు.

– నల్లగొండ సిటీ, అక్టోబర్ 11

# కలెక్టర్ వినయ్ క్రిష్ణారెడ్డి బదిలీ

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ వినయ్ క్రిష్ణారెడ్డి బదిలీ అయ్యారు. ఈ మేరకు బుధవారం ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల బదిలీల్లో భాగంగా నల్లగొండలో పనిచేస్తున్న వినయ్ క్రిష్ణారెడ్డి జిల్లాకు బదిలీపై వచ్చారు. ఆగస్టు 1న కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల ఎన్నికల విధుల్లో బిజీబిజీగా గడిపారు. వివిధ సమీకరణల నేపథ్యంలో ఎలక్షన్ కమిషన్ బదిలీ చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఆయన పోస్టింగ్‌పై స్పష్టత రావాల్సి ఉంది. తదుపరి కలెక్టర్ నియామకంపై త్వరలోనే ఉత్తర్వులు జారీ కానున్నాయి. – యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 12 (నమస్తే తెలంగాణ)